మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 146   మంగళవారం   18 - 11 - 2025   పేజీలు: 8   వెల: 4

## డిజిటల్ అరెస్ట్ కలకలం



2లో..



## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కల్పిస్తాం

- 187 టిడ్కో ఇళ్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్
- టిడ్కో గృహాల పూర్తికి రూ.18 కోట్లు విడుదల
-10 వేల ఇళ్ల పనులు మార్చి 31 నాటికి పూర్తి చేస్తాం
- అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం
- పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు

మనగళం, కర్నూలు సిటీ : ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఇస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. సోమవారం జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను మంత్రి, ఎమ్మెల్యేలు 2 లో..

## పాకిస్థాన్‌కి ఆర్మీ చీఫ్ గట్టి హెచ్చరిక




ఉగ్రవాదానికి మద్దతిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

మన గళం, న్యూఢిల్లీ : భారత్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ మద్దతు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని భారత సైన్యాధిపతి ఉపేంద్ర కఠిన హెచ్చరిక జారీ చేశారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే తగిన ప్రతిస్పందన ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్న ఆయన, ఉగ్ర ముఠాలకు సహాయం చేసే ధోరణి కొనసాగితే పాకిస్థాన్ అస్థిత్వమే ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. దేశ 2 లో..



## ఢిల్లీ పేలుడు దర్యాప్తులో సంచలనం

- నేపాల్ నుంచి ఫోన్లు, కాన్పూర్ నుంచి సిమ్‌కార్డులు
- కుట్రదారులు కొనుగోలు చేసిన 7 సెకండ్‌హ్యాండ్ ఫోన్లు బయటకు

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీ పేలుడు ఘటన దర్యాప్తు వేగం పెరుగుతోంది. ఈ దాడికి సంబంధించి కీలక ఆధారాలను అధికారులు వరుసగా బయటకు తీసుకొస్తున్నారు. విచారణలో భారీ సంచలనం కలిగించే వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుళ్ల కుట్రదారులు నేపాల్‌లో కొనుగోలు చేసిన సెకండ్‌హ్యాండ్ ఫోన్లు మరియు కాన్పూర్‌లో పొందిన సిమ్ కార్డులు ఉపయోగించినట్లు దర్యాప్తు నిర్ధారించింది. పోలీసుల 2 లో..

## ఒడిశా సీఎంకు స్వాగతం పలికిన పీవీఎన్ మాధవ్





మనగళం, ప్రత్యేక ప్రతినిధి : ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్వాగతం పలికారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని పాడేరులో నిర్వహిస్తున్న బహిరంగ సభకు విచ్చేసిన ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మోహన్ చరణ్ మాఝీకు పీవీఎన్ మాధవ్ సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.

## మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన నిషిద్ధ రాజు



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : మహిళా మోర్చా నూతన రాష్ట్ర అధ్యక్షురాలుగా నిషిద్ధ రాజు బాధ్యత స్వీకరించారు. ఈ మేరకు తిరుపతిలో అంగరంగ వైభవంగా షిద్ధ రాజు బాధ్యత స్వీకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, తదితర నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరయ్యారు.



## డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం





మనగళం, కర్నూలు సిటీ : ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) నగరూరు రాఘవేంద్రను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానిం చారు. కర్నూలులో జరిగిన ఆర్యవైశ్య కార్తీక వనభోజన కార్యక్రమంలో నగరూరు రాఘవేంద్రను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ ఘనంగా సత్కరించారు. నగరూరు రాఘవేంద్ర, ఆయన సతీమణి హిమాబిందుతోపాటు తల్లి శమంతకమణిని మంత్రి టీజీ భరత్ శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా నగరూరు రాఘవేంద్ర.... మంత్రి టీజీ భరత్,మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్, సంఘటన మంత్రి మధుకర్ కు నగరూ రు ప్రణామాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలు పుతున్నాన్నారు. ప్రత్యేకించి ఆర్యవైశ్యులు చూపు తున్న అభిమానం ఎప్పటికీ మరువనని చెప్పారు. మీరు చూపిస్తున్న అభిమానం మన సామాజిక వర్గంతోపాటు సమాజానికి సేవ చేసేందుకు ఎంతో శక్తిని ఇస్తుందని కృతజ్ఞతలు తెలిపారు.



## ఢిల్లీ పేలుడు దర్యాప్తులో సంచలనం

సమాచారం ప్రకారం, నిందితులు నేపాల్‌లో మొత్తం 7 సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనుగోలు చేశారు. ఈ పరికరాల ద్వారా కట్టుబడి పని చేసే టెర్రర్ మాడ్యూల్ మధ్య కమ్యూనికేషన్ జరిగిందని అనుమానిస్తున్నారు. అలాగే 17 సిమ్ కార్డులను ఉపయోగించినట్లు గుర్తించబడింది. అందులో 6 సిమ్ కార్డులు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ బెకాన్‌గంజ్ అడ్రెస్ తో తీసుకున్నవేనని పరిశోధన చెబుతోంది. సిమ్ కార్డులకు ఇచ్చిన చిరునామాలు, ఐడెంటిటీ ప్రూఫ్‌లు, ఫోన్ యాక్టివేషన్ డేటా ఆధారంగా భద్రతా సంస్థలు దర్యాప్తు మరింత విస్తరించాయి. ఇప్పటికే వాయిస్ రికార్డులు, లొకేషన్ ట్రైల్స్, డిజిటల్ కమ్యూనికేషన్‌పై స్పెషల్ టీమ్ తమ దృష్టి సారించినట్లు సమాచారం. ఇక వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కదిలిన సంగతి తెలిసిందే. అరెస్టులో ఉన్న డాక్టర్ పర్వేజ్ బావమరిది ఉస్మాన్ బెకాన్‌గంజ్‌లో బట్టల దుకాణం నడుపుతున్నట్లు గుర్తించారు. ఢిల్లీ స్పెషల్ సెల్ అతన్ని ఆరు గంటల పాటు విచారించినా పెద్దగా సమాచారం రాలేదని తెలిసింది. డాక్టర్ పర్వేజ్ ఇటీవల కాన్పూర్‌కు వెళ్లి, కల్నల్‌గంజ్, జీఎస్‌వీఎం మెడికల్ కాలేజ్, బాబుపూర్వా, మంధానా ప్రాంతాల్లోని స్నేహితులను కలిసినట్లు విచారణలో తేలింది. పేలుళ్ల మాస్టర్మైండ్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్న లేడీ డాక్టర్ షాహీన్ కూడా ఈ ఏడాది అక్టోబర్‌లో కాన్పూర్ వెళ్లినట్లు అధికారులు ఆరా తీశారు. ఆమె ఎవరిని కలిసింది? ఎవరి నుంచి సహాయం అందుకుంది? ఈ ప్రశ్నలపై దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి. ఢిల్లీ పేలుడుకు సంబంధించిన మిగతా వివరాలు త్వరలోనే వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## పాకిస్థాన్‌కి ఆర్మీ చీఫ్ గట్టి హెచ్చరిక

ప్రజల శ్రేయస్సు, పురోగతిని కాపాడే దిశగా భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందని, అడ్డంకులు సృష్టించేవారిని కఠినంగా ఎదుర్కొంటామని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు 88 గంటల ట్రైలర్ చూపించాం. ఇక అవసరమైతే పూర్తి సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సందర్భంగా పాకిస్థాన్ భూభాగంలో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఆధారాలను ప్రపంచానికి అందించామని ఆయన తెలిపారు. ఉగ్రవాదానికి సంబంధించి చర్చలు, రాజీ లాంటివి అసాధ్యమని, "రక్తం – నీరు ఎప్పటికీ కలిసి ప్రవహించవు" అంటూ పాకిస్థాన్‌పై మరోసారి గట్టి హెచ్చరిక జారీ చేశారు. బ్లాక్‌మెయిల్ ప్రయత్నాలకు భారత్ లోబడదని, శత్రు దేశాలను ఎదుర్కోవడంలో దేశ నేతలందరూ ఏకతాటిపై పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని వివరించారు. చైనాతో సంబంధాలపై మాట్లాడుతూ, ఇంతకుముందు కంటే ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశగా సాగుతున్నాయని ఉపేంద్ర ద్వివేది తెలిపారు. సరిహద్దు నిర్వహణపై ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమావేశాలు ఇరుదేశాల మధ్య అవగాహన పెంపుకు దోహదపడుతున్నాయని, శాంతియుత పరిస్థితులు కొనసాగేందుకు సైనిక, దౌత్య మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

## ఈ నెల 19న రైతుల ఖాతాల్లోకి నిధులు

- అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల సిద్ధం
- పీఎం కిసాన్‌తో కలిపి ఎకరానికి రూ.7,000 జమ
- వ్యవసాయ శాఖకు ముఖ్యమైన మార్గదర్శకాలు



మన గళం, కడప : ఏపీలోని రైతులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఈ నెల 19న అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత పెట్టుబడి సాయం నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపింది. కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు నిధులను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఇదే రోజు కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ నిధులు కూడా విడుదల అవనున్నాయి. ఎకరానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని వ్యవసాయ శాఖ వెల్లడించింది. నిధుల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ పనితీరును సమీక్షించిన మంత్రి, జిల్లాల వ్యవసాయ అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. చనిపోయిన రైతుల వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి వాటికి అన్నదాత సుఖీభవ వర్తించేలా చూడాలని తెలిపారు. ఎన్‌పీఎస్‌ఏలో ఇన్‌యాక్టివ్ ఖాతాలను యాక్టివేట్ చేయాలని, అర్హులైన రైతులు సులభంగా రిజిస్టర్ చేసుకునేలా ఆన్‌లైన్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని ఆదేశించారు. రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు చేరే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటం వ్యవసాయ రంగానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అధికారులు తెలిపారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కల్పిస్తాం



గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పంపిణీ చేశారు. ముందుగా నూతన గృహాలను ప్రారంభించి లబ్దిదారులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2,61,040 టిడ్కో గృహాలు ఉండగా, వాటిలో 1.40 లక్షల గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో కర్నూలులోనే 10 వేల ఇళ్లు ఉండటం, మిగిలిన వాటి పూర్తి కోసం రూ.18 కోట్లు మంజూరు కావడం మన ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత అని చెప్పారు. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లను ఇస్తున్నామని, మొత్తం 40 వేల మంది ఇక్కడ నివాసాలు ఏర్పడితే ఈ ప్రాంతం చిన్న పట్టణంలా మారుతోందనీ వివరించారు. నివాసాలు అధికంగా ఉండడమే సౌకర్యాల వేగవంతమైన అందుబాటుకు దోహదం అవుతుందని, పోలీస్ ఔట్‌పోస్ట్, యూ–టర్న్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మొదట ఎంతోకొంత ప్రారంభిద్దామని అనుకొని రూ.1 కోటి అవసరం అవుతాయని భావించామని, మంత్రి నారాయణతో మాట్లాడగా ఏకంగా రూ.6 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి, అనంతరం అవసరాన్ని బట్టి రూ.18 కోట్లు ఏకంగా మంత్రి నారాయణ మంజూరు చేయించారని తెలిపారు. కాంట్రాక్టర్లు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. సమీపంలోనే పరిశ్రమలు రావడంతో స్థానికులకు ఉద్యోగావకాశాలు పెరుగనున్నాయని అన్నారు. కొందరు ప్రజల్లో తప్పుడు దావాలు పుట్టించడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోరాదని సూచించారు. మన ప్రాంతం వెనకబడి ఉండటంతో పరిశ్రమలను తెచ్చేందుకు పరిపాలన శ్రద్ధగా పనిచేస్తోందని, బుధవారపేట షాపుల సమస్యను కూడా సామరస్యంగా పరిష్కరించామని తెలిపారు. ఔట్‌పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ ఏర్పాటు చేస్తూ, ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇక్కడే నివసించేందుకు వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. 2017లో చంద్రబాబు టిడ్కో గృహాలను ప్రారంభించారని, ఎన్నో ఏళ్ల తర్వాత పేదలకు ఇళ్లు అందుతున్న రోజు వచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 18 కోట్లు మంజూరు చేసి అన్ని వసతులను కల్పించడంతో మార్చి 31లోపు 976 ఇళ్లను అందించగలమని అన్నారు. మంత్రి టీజీ భరత్ అవ్వడం ప్రాంతానికి అదృష్టమని, ఓర్వకల్లు మండలంలో పరిశ్రమలు రావడంతో 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 20 లక్షల టార్గెట్ కాకుండా 50 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనే దిశగా మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. విదేశాల నుంచి కోట్ల పెట్టుబడులు తెస్తూ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తున్న టీజీ భరత్‌ను అభినందించారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ.. పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. టిడ్కోలో అన్ని వసతులతో పేదలకు అనువైన గృహాలు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న టిడ్కో గృహాలను ఈ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత ప్రభుత్వం వీటిని నాశనం చేసినప్పటికీ, మంత్రి టీజీ భరత్ అహర్నిశలు కృషి చేయడంతో మంత్రి నారాయణతో మాట్లాడి రూ.6 కోట్లు, తరువాత అవసరమైన మొత్తాన్ని కూడా మంజూరు చేయించారని చెప్పారు. జిల్లాకు పరిశ్రమలు భారీగా వస్తుండటం, నగరంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి విస్తరణలు వేగంగా సాగుతుండటం ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతమని తెలిపారు. పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయని అన్నారు.

కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లు అందజేస్తున్నామని, మిగిలిన గృహాలను పూర్తయ్యే వెంటనే ప్రతి వారం హ్యాండోవర్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వమ్మ, బొందిలి కార్పొరేషన్ విక్రమ్‌సింగ్, బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కే శ్రీనివాసరావు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజూనాథ్, ఏపి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బోయ రామాంజనేయులు, కార్పొరేటర్లు పరమేష్, కైప పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ కలకలం

- ఎమ్మెల్యే భార్యను మోసం చేసిన సైబర్ గుంపు
- కడపలో 1.7 కోట్ల మోసం
- ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- డిజిటల్ అరెస్ట్ మోసాలపై అక్కినేని నాగార్జున హెచ్చరిక
- ఆన్‌లైన్ మోసాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు



మన గళం, కడప : డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరస్తులు ప్రజలను భారీగా మోసం చేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను లక్ష్యంగా చేసుకొని కేటుగాళ్లు 1.7 కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఈ వివాదంపై ఎమ్మెల్యే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, కేసు దర్యాప్తులో భాగంగా ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్లలో ఢిల్లీకి చెందిన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ కూడా ఉన్నట్లు సమాచారం. డిజిటల్ అరెస్ట్ పేరిట భయభ్రాంతులకు గురిచేసి, డబ్బులు బలవంతంగా ట్రాన్స్‌ఫర్ చేయించడమే ఈ మోసగాళ్ల పద్ధతి. ఇటీవలి కాలంలో ఇటువంటి మోసాలకు అనేక మంది బలవుతున్నారని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై సినీ నటుడు అక్కినేని నాగార్జున కూడా స్పందించారు. తమ కుటుంబంలో ఒకరు డిజిటల్ అరెస్ట్‌కు గురైన సందర్భం ఉందని, వెంటనే పోలీసులను సంప్రదించడంతో సమస్య పరిష్కారమైందని గుర్తుచేశారు. పైరసీ, సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ని పలువురు సినీ ప్రముఖులు ఈ రోజు కలిసి సైబర్ మోసాలపై అవగాహన చర్యలపై చర్చించారు. ప్రజలు అపరిచిత నంబర్లకు స్పందించకుండా, వ్యక్తిగత వివరాలను పంచుకోకుండా, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు.

## సౌదీ బస్సు ప్రమాదంపై ఏపీ నేతల సంతాపం

- చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతదేహాల రప్పింపుపై కేంద్రానికి విజ్ఞప్తి



మన గళం, అమరావతి : సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికులతో వెళ్తున్న బస్సు ప్రమాదంలో పలువురు తెలంగాణ వాసులు మృతి చెందడం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వైఎస్ జగన్‌తో పాటు పలువురు నేతలు ఈ విషాదానికి స్పందించారు. ప్రమాదంపై స్పందించిన సీఎం చంద్రబాబు, ఉమ్రా యాత్రలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ సోదర సోదరీమణుల మరణం బాధాకరమని పేర్కొన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ప్రార్థించారు. మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 45 మంది భారతీయులు మృతి చెందడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ ప్రాంతానికి చెందినవారని, వారి కుటుంబాలకు ప్రభుత్వ తరఫున సానుభూతి తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా సానుభూతి వ్యక్తం చేశారు. మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని షర్మిల అభ్యర్థించారు.

మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ ప్రాంతానికి చెందినవారని, వారి కుటుంబాలకు ప్రభుత్వ తరఫున సానుభూతి తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా సానుభూతి వ్యక్తం చేశారు. మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని షర్మిల అభ్యర్థించారు.

# చట్టపరంగా న్యాయం చేస్తాం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**




మనగళం, కర్నూలు క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై విరాచించి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు తెలిపారు.

**– ఆన్ లైన్ ఫైనాన్స్ లో మోసపోయా.... న్యాయం చేయండి**

ఆన్ లైన్ లో జె ఎమ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఒక కోటి 42 లక్షల 24 వేలు ఇన్వెస్ట్ మెంట్ చేశాము. లక్ష 35 వేలు వడ్డీ ఇస్తామని 3 నెలలు లాభాలు చూపించి నమ్మించారు. తర్వాత ఆన్ లైన్ లో కంటాక్ట్ లో లేకుండా పోయారని, న్యాయం చేయాలని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన యశ్వంత్ ఫిర్యాదు చేశారు. భాను ప్రసాద్ వైజాగ్ లోని ఎల్ టి డబ్ల్యూ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి 10 మంది నుండి ఒక్కొక్కరి నుండి రూ. 1 లక్ష 50 వేలు తీసుకోని మోసం చేశాడని ఆదోనికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. హుస్సేన్ , సుబ్బయ్య కంట్రాక్ట్ ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయిస్తామని చెప్పి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన జగన్నాథం ఫిర్యాదు చేశారు. తన ఆరుగురు కోడుకులు చూసుకోవడం లేదని, అన్నం పెట్టకుండా కొట్టి , ఇబ్బందులకు గురి చేస్తున్నారని సి. బెలగల్ మండలం, కోండాపురం కు చెందిన తిమ్మప్ప ఫిర్యాదు చేశారు. బోయ రామక్రిష్ణ అనే వ్యక్తి రూ. 6 లక్షల 80 వేలకు ప్లాటు అమ్మి, అగ్రిమెంట్ చేయించి కనబడకుండా పోయాడని ఎమ్మిగనూరు చెందిన షేక్ యూస్ ఫ్ ఫిర్యాదు చేశారు. పొ ల ం రస్తా విషయం పై దాడి చేశారని ఆదోని మండలం, దిబ్బనకల్లు గ్రామానికి చెందిన బుజ్జనల ఈరమ్మ ఫిర్యాదు చేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, బాధితులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు రామకృష్ణ , ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అప్పులు బాధతో ఆత్మహత్యకు పాల్పడిన ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన రైతు బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన బాలరాజు కుటుంబాన్ని రైతు సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతు బాలరాజు తనకున్న మూడెకరాలతోపాటు కౌలుకు భూమి తీసుకుని చేపట్టిన సాగు ఏ మాత్రం కలిసి రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా పత్తి, మొక్కజొన్న పంటలు దిగుబడిలేక అప్పులుపాలయ్యాడని, దిక్కుతోచక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇంటి పెద్దదిక్కులేక భార్య శ్రావణితోపాటు ముగ్గురు పిల్లలు అనాథలయ్యారని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి సాయం చేయించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు నాయకులు బషీరు దస్తగిరి, కార్మిక సంఘం నాయకులు షాజహాన్, పుల్లయ్య, ఎన్ స్వాములు, అగటు సంజీవ కుమార్, అగటు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు స్టాంపు డ్యూటీలు చెల్లించండి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : పంచాయతీలకు స్టాంపు డ్యూటీలు వెంటనే చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కర్నూటు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా పరిష్కార వేదిక లో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటలక్ష్మికి సర్పంచ్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ.తాంద్రపాడు సర్పంచ్ బాలపీరా, దేవమాడ సర్పంచ్ ఈశ్వరయ్య, దిన్న దేవరపాడు సర్పంచ్ మాధవస్వామి, నందనపల్లె సర్పంచ్ మాధురి,

తదితరులు మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు రెండు సంవత్సరాలు నుండి స్టాంపు డ్యూటీలు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా రిజిస్టర్ ను కలిసి విన్నవించినా దాటవేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు శానిటేషన్ వర్కర్లకు, క్లాప్ మిత్రులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. వచ్చిన 15 ఆర్థిక సంఘం నిధులు సరిపోక వసులయ్యే పన్నులతో పనులు సరిగ్గా జరగక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పైప్ లైన్, మోటార్ రిపేర్లు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం మొదలగు పనులన్నీ వడ్డీలకు డబ్బులు తెచ్చి పనిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు.

# కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలి




మనగళం, కర్నూలు సిటీ : ఈపీఎఫ్ 95 విద్రోహ దినం సందర్భంగా నవంబర్ 17 న కర్నూలు అశోక్ నగర్ లోని పీఎఫ్ ఆఫీస్ దగ్గర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నా కార్యక్రమానికి ఈపీఎస్ పెన్షనర్ల సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు కే సుధాకరప్ప అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు దివాకర్, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాకోబ్, మహేశ్వరరావు, సీఐటీయూ నాయకులు సీహెచ్ సాయి బాబా మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఈపీఎఫ్ 95 పెన్షనర్లు కనీస పెన్షన్ 9వేలు ఇవ్వాలని ఏళ్లతరబడి విన్నవిస్తున్నా ప్రభుత్వాల నుంచి ఏమాత్రం స్పందన లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వీస్ లో కొనసాగిన సమయంలో పైసా పైసా కూడా పెట్టి ఈపీఎస్ పెన్షన్ కోసం జమ చేసి, చివరి జీవిత అంతంలో దాని ప్రయోజనాలు అనుభవించడానికి హక్కు కూడా లేకుండా ఈ ప్రభుత్వాలు పెన్షనర్లను మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని విమర్శించారు. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కనీస పెన్షన్ పెంచుతామని వాగ్దానం చేశారని, 11 సంవత్సరాలు అవుతున్న ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. ఐదు, పది సంవత్సరాలు రాజకీయ పదవులు అనుభవించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ జీతాలు పెంచుకుంటున్నారే తప్పా పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం వచ్చే పార్లమెంటు సమావేశంలో కనీస పెన్షన్ 9 వేలు ఇచ్చే విధంగా బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ 95 పెన్షనర్లకు ఈఎస్ఐ ఆసుపత్రు లలో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, రైల్వేలలో గతంలో ఉన్న రాయితీలను తిరిగి పునరుద్ధరించాలని, ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలని, ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని పీఎఫ్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్, పేపర్ మిల్, గ్లాస్ ఫ్యాక్టరీ, పాల డైరీ, ఆర్టీసీ పెన్షనర్ నాయకులు మద్దిలేటి, బసయ్య, యాగంటయ్య, మోహన్, సూర్యనారాయణ, గోపాలరావు, రామ నాగిరెడ్డి, నరసింహులు, చెన్నకేశవులు, సోమేశ్వరరావు, లక్ష్మన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిరైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు సిటీ : పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా వ్యవస్థను నడిపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.

సోమవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న మంజిత్ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెసింగ్ యూనిట్‌లో సీసీఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులతో, రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం నుండి అందిన ఆదేశాల ప్రకారం ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులకు సూచించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేయకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కిసాన్ కపాస్ యాప్ ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌కు సంబంధించి సమయం మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పత్తిలో తేమ శాతం 13 నుండి 14 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీసీఐ ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజీ హాస్టల్ , కంటి ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 2నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు సోలామన్ రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఏఒన్ గ్రూప్ ఏజెన్సీ తో అగ్రిమెంట్ చేసుకోన్నప్పటి నుండి కార్మికులకు జీవో నెంబర్ 549 ప్రకారం రూ. 16 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఏజెన్సీ 2016 నుండి కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ సక్రమంగా చెల్లించకుండా హక్కును అడిగిన కార్మికులను అన్యాయం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు సోలమన్ రాజు, కుమార్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా పిన్నాపురంలోని గ్రీన్ కో సోలార్ పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర విద్యుత్, గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రితో కలిసి ఎంపీ హెలికాప్టర్ లో పిన్నాపురం కి వెళ్ళారు. ఈ సందర్భంగా గ్రీన్ కో ప్రాజెక్టు కు సంబంధించిన పలు అంశాల పై మంత్రి మనోహర్ లాల్ తో ఎంపీ నాగరాజు చర్చించారు.

# ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : సుందరయ్య భవన్ లో సీపీఎం నగర కమిటీల కార్యదర్శి వర్గ సమావేశం ఓల్డ్ సిటీ కార్యదర్శి యం.రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీ. రాముడు మాట్లాడుతూ నవంబర్ 18వ తేదీ దిన్నదేవరపాడు రోడ్డు లో ఉన్న ఈ.ఆర్.సి భవన్ ముందు సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల ముందు కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తాము అధికారంలోకి వస్తే ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రూ. 24 వేల కోట్ల ట్రూ ఆఫ్ సర్ చార్జీల భారాన్ని విద్యుత్ వినియోగదారుల పై మోపారని తెలిపారు. అలాగే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక షాపులు ప్రైవేట్ మాల్స్ విద్యుత్తు ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి స్మార్ట్ మీటర్లని బిగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించడంతో కూటమి ప్రభుత్వం దొడ్డి దారిన సౌర విద్యుత్ పేరుతో దళితుల ఇళ్లకు, ఉద్యోగుల ఇళ్లకు షాపులకు బిగించి ఆదానికి, శిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కు ఊడిగం చేస్తుందని ఆరోపించారు. మరోసారి ప్రజల పైన ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రూ. 12,717 కోట్ల భారాన్ని మోపడానికి ఈఆర్ సి ఉన్నత అధికారులు చైర్మన్ నవంబర్ 18వ తేదీ ప్రతిపాదనలను పెడుతున్నారని ఆరోపించారు. దిన్నదేవరపాడు రోడ్డులోని ఈ ఆర్ సి భవన్ ముందు మంగళవారం చేపట్టే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు కె.అరుణ.వై. నగేష్.యం. విజయ రామాంజనేయులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సాయి బాబా,కె. సుధాకరప్ప .ఎస్ఎండి .షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన వీఆర్‌ఏలు

**– కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏలు) కదం తొక్కారు. అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని, వీఆర్‌ఏలకు పే స్కేలు జీతాలు అమలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అయ్యా స్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు , ఉపాధ్యక్షులు మల్లయ్య, హనుమంతు, సహాయ కార్యదర్శులు భీమలింగ ,రంగయ్య అధ్యక్షతన సాగిన ర్యాలీలో వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్, కర్నూలు జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి అంజి బాబు, కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, వీఆర్‌ఏలు సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ వీఆర్‌ఏలు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని, అక్రమ డ్యూటీలు చేయడానికి నెలకు రూ. 5వేలు ఖర్చు అవుతుందని, రూ. 6 వేతనంతో ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న వీఆర్‌ఏల సమస్య ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదన్నారు. వీఆర్‌ఏలకు గత 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా వీఆర్‌ఏల కష్టాలు, సమస్యలు పరిష్కరానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు రాజకుమార్ మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలు పరిష్కారం చేయకపోతే మరొకసారి విజయవాడ కేంద్రంగా ధర్నాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కనీస వేతనం రూ. 15 వేలు ఇస్తానని మోసం చేశారని విమర్శించారు. పోరాడే సాధించుకున్న డీ ఎను సైతం రికవరీ చేశారన్నారు. వీఆర్‌ఏలు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి పెద్దలు నేటికీ స్పందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు రామాంజనేయులు, మహేష్, భీమ లింగ, నాగరాజు, చంద్రయ్య, వీరేష్, వెంకటరాయుడు, తదితర నాయకులు, అన్ని మండలాల నుండి అత్యధిక సంఖ్యలో వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పట్టించుకోకుంటే జైలు శిక్ష



మనగళం, కర్నూలు సిటీ : తల్లిదండ్రులను పట్టించుకోకండా వదిలేస్తే చట్టప్రకారం జైలు శిక్ష తప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి హెచ్చరించారు. కర్నూల్ బి క్యాంపులోని మన వృద్ధుల ఆశ్రమం లో తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ పట్టించుకోకుంటే క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారము మూడు నెలలు జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధించబడును తెలిపారు. పిల్లలు పట్టించుకోని తల్లిదండ్రులు వారి పిల్లలపై మెయింటెనెన్స్ కేసులు వేసి భరణాన్ని పొందవచ్చునని తెలిపారు. వృద్ధులకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, లేదా టోల్ ఫ్రీ నెంబర్. 15100 ఫోన్ చేయాలని సూచించారు. ఉచిత న్యాయవాదిని నియమించి వారి సమస్య లను పరిష్కారిస్తా మని తెలిపారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు వృద్ధులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, న్యాయవాది పాపారావు, కర్నూలు పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిలేటి, మెంబెర్స్ శంకరప్ప, మభూష, ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులు పాల్గొన్నారు.




# విశాఖ సమ్మిట్ ఘనవిజయం అయిన సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రెస్ మీట్ నందు పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే





మన గళం కోడుమూరు: విశాఖ సమ్మిట్ ఘనవిజయం అయిన సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రెస్ మీట్ నందు పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ముందడుగు, దూరదృష్టి, సాంకేతికత ఆధారిత పథకాలు గ్లోబల్ వేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టతను మరోసారి నిలబెట్టాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా కోడుమూరు ఎంఎల్ఏ దస్తగిరి గారు మాట్లాడుతూ విశాఖ సమ్మిట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు రాబట్టడానికి పెద్ద అవకాశాలు ఏర్పడ్డాయని పరిశ్రమలు, ఇన్నోవేషన్, ఐటీ, తయారీ రంగాలపై పెట్టుబడిదారులు చూపుతున్న ఆసక్తి రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తుందని వారు పేర్కొన్నారు ఈ సమ్మిట్ విజయాన్ని సీఎం చంద్రబాబు గారి కార్యాచరణకు నిదర్శనంగా ప్రపంచం మరోసారి గుర్తించిందని అన్నారు దాదాపు ఈ సి ఐ ఐ సదస్సులో 3 రోజుల్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులకు సుమారు 16 లక్షల ఉద్యగాల కల్పనే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగిందని వచ్చే 3.5 ఏళ్లలో కార్యరూపం దాల్చే లా ప్రణాళికలు %జవీ% ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు..ఈ సదస్సుల్లో 640 మంది అంతర్జాతీయ ప్రతినిధులు ,4975 పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారన్నారు.

పరిశ్రమలను ప్రోత్సహించకపోతే తలెత్తే దుష్ఫలితాలను %జూ% హయంలో చూశామన్నారు.గత ప్రభుత్వ విధానాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం ఎస్క్రో అకౌంట్ %జవీ% చంద్రబాబు గారు ప్రవేశ పెట్టారన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండు ను %జవీ% చంద్రబాబు గారు పునరుద్ఘటిస్తున్నారని తెలియజేశారు పరిశ్రమలకోసం ల్యాండ్ పర్మిషన్ అన్నింటికోసం మంత్రుల ఆధ్వర్యంలో కమిటీ సీఎం చంద్రబాబు గారు వేశారన్నారు 20 లక్షల ఉద్యగాల కల్పనే ధ్యేయంగా %ఎఎ% చంద్రబాబు ముందుకెళ్తున్నారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే, ఈ పెట్టుబడుల ప్రభావం కోడుమూరు నియోజకవర్గం సహా మొత్తం రాయలసీమలో ఉద్యోగావకాశాలు పెరగడానికి దోహదం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎంఎల్ఏ గారు రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతామని, ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు %జవీ% చంద్రబాబు ఇలాగే భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర అభివృధి నీ ముందుకు తీసుకెళ్తూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉమాపతి నాయుడు %ఎజ% సుబ్బారెడ్డి శ్రీ నాగేశ్వర యాదవ్ నంద్యాల నాగేంద్ర, పోతు రాజు రవి కుమార్, శ్రీమతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కోమకి కొత్త ఎంఎక్స్16 ప్రో లాంచ్..



న్యూఢిల్లీ, నవంబర్16 మన గళం: ప్రముఖ విద్యుత్ వాహన బ్రాండ్ అయిన కోమకి ఎలక్ట్రిక్, ఆకర్షనీయమైన డిజైన్, అధునాతన ఈవీ ఇంజనీరింగ్‌తో సవారీని పునర్నిర్వచించడానికి %వీశ%16 ప్రోను విడుదల చేసింది. రీన్‌ఫోర్స్ మెటల్ బాడీ క్రూయిజర్ బైక్ రూ. 1,69,999/– ధరకు అందుబాటులో ఉంది, ఇది ప్రతి సవారీ లో బలం మరియు సౌకర్యాన్ని అందించడం ద్వారా రోడ్డుపై అసాధారణమైన కమాండ్‌ను ప్రదర్శిస్తుంది. ఇది సాటిలేని మన్నిక, ప్రభావ నిరోధకత మరియు దీర్ఘకాలిక విశ్వసనీయతను ప్రతిబింబిస్తుంది, ప్రతి రైడ్‌లో దృఢమైన మరియు వారసత్వ అనుభవాన్ని అందిస్తుంది. డ్యూయల్ టోన్ మరియు జెట్ బ్లాక్ అనే రెండు రంగులలో లభిస్తుంది, ఇది చూడగానే ఆకట్టుకునేరీతిలో ఉండటం తో పాటుగా వాహనం యొక్క సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది.

మార్కెట్‌లోని ఇతర ఎలక్ట్రిక్ క్రూయిజర్‌ల ధరలో దాదాపు సగం ధరలో వస్తున్న ఈ వాహనం పనితీరు మరియు ఫీచర్ల పరంగా రాజీపడదు. సాటిలేని పనితీరు, సౌకర్యం, పరిధికి హామీ ఇవ్వడం ద్వారా ప్రతి ప్రయాణాన్ని మరపురానిదిగా చేయడానికి ఈ వాహనం రూపొందించబడింది. ఈ బైక్ 5 %ఎఔ దీూణజ% హబ్ మోటర్ మరియు 4.5 %ఎఔష్ట్ర% బ్యాటరీతో పనిచేస్తుంది, ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160–220 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుంది. %వీశ%16 ప్రో ను రూ.15–20 తో ఛార్జ్ చేస్తే 200 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుంది, అయితే సాంప్రదాయ పెట్రోల్ ద్విచక్ర వాహనంపై అదే దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు రూ.700 ఖర్చవుతుంది. ఇది %వీశ%16 ప్రోను పెట్రోల్ బైక్‌ల కంటే దాదాపు 5 రెట్లు ఎక్కువ పొదుపుగా చేస్తుంది. దీనితో పాటు, 5 %ఎఔ (6.7 ష్ఞ్రజూ%) అధిక–టార్క్ మోటర్ శక్తివంతమైన క్రూజింగ్ పనితీరును సులభతరం చేస్తుంది. 80%ఎజూష్ట్ర% గరిష్ట వేగాన్ని సాధించడం ద్వారా, ఈ బైక్ అన్ని భూభాగాలను సజావుగా మరియు స్థిరమైన హ్యాండ్లింగ్‌తో నడపడానికి అనువైనది. ఈ ఎలక్ట్రిక్ క్రూయిజర్ బైక్ ప్రతి రైడ్‌లో ఎలాంటి ఇబ్బంది లేని బ్రేకింగ్ నియంత్రణ, స్థిరత్వం మరియు భద్రతను సాధించడానికి ప్రత్యేక ట్రిపుల్ డిస్క్ బ్రేక్ సిస్టమ్‌తో అమర్చబడి ఉంది. మృదువైన టార్క్, వెడల్పాటి సీటింగ్ మరియు తక్కువ వైబ్రేషన్ డిజైన్ యొక్క ప్రయోజనంతో వస్తున్న ఈ వాహనం రైడ్‌ను సహజంగా మరియు సౌకర్యవంతంగా చేస్తుంది. అదే సమయంలో, %వీశ%16 ప్రో దాని శైలితో రోడ్డుపై ఒక ప్రకటనను సృష్టిస్తుంది, ఇక్కడ విస్తరించిన ఫ్రేమ్, ప్రీమియం డిటెయిలింగ్ మరియు కంఫర్ట్–ఫోకస్డ్ డిజైన్ చూపరుల దృష్టిని ఆకర్షించడం ఖాయం. అదనంగా, డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు మరియు సర్దుబాటు చేయగల సస్పెన్షన్ వాహనంపై మెరుగైన నియంత్రణను అందిస్తాయి

# కొత్తూరు గ్రామంలో ఎంజిఎన్ఆర్ జి ఎస్ గ్రాంట్ కింద మంజూరైన రోడ్డు నాణ్యతను పరిశీలించిన కోడుమూరు ఎంపీడీవో

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం ప్యాలకుర్తి గ్రామపంచాయతీ మజారా గ్రామమైన కొత్తూరు గ్రామంలో ఎంజిఎన్ఆర్ జి ఎస్ గ్రాంట్ క్రింద 9 లక్షల రూపాయలతో గ్రామంలోని ఇంటర్నల్ రోడ్స్ నిర్మాణము చేపట్టడమైనది వర్క్ జరుగుతున్న ప్రదేశంలో సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయరాం ,మండల ఇంజనీర్ గంగరాజు కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు వారు రోడ్లు వేసే విధానంలో నాణ్యతను పర్యవేక్షించి క్వాలిటీ రోడ్ల నిర్మాణము చేపట్టవలసిందిగా ఈ సందర్భంగా వారు సంబంధిత కాంట్రాక్టర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగినది




# కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన పెద్దయను పరామర్శించిన వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్

మన గళం కోడుమూరు: కోడుమూరు నియోజకవర్గంలో ఏ ఒక్క కార్యకర్తకు చిన్న ఇబ్బంది కలిగిన వెంటనే స్పందిస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఈరోజు కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన పెద్దయ్య పురుగుల మందు తాగి కర్నూలు ప్రభుత్వం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, మహేశ్వర రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న వారు వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రైతును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే కోడుమూరు మండల పరిధిలోని కళ్లపారి గ్రామానికి చెందిన వీరక్రిష్ణ గాయాలతో కర్నూలు ప్రభుత్వం ఆసుపత్రి లో చేరినట్లు గ్రామ నాయకులు పులేంద్ర రెడ్డి ద్వారా సమాచారం అందుకున్న వారు చికిత్స పొందుతున్న వీరకృష్ణను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు సి బెలగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన సోమశంకర్ అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని రవి ద్వారా సమాచారం రావడంతో చికిత్స పొందుతున్న సోమశంకర్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మీ పరామర్శతో మాకు కొండంత ధైర్యం, ఆదరణ లభించిందని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వారితో పాటు మహేశ్వర్ రెడ్డి, కోడుమూరు మండల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు గిడ్డయ్య, రవి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సంపాదకీయం

## అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం: భవిష్యత్తును మలిచే యువతకు ప్రపంచం ఇచ్చే శ్రద్ధాంజలి

- చరిత్రలో విద్యార్థుల పోరాటాల ఆవశ్యకత
- ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పుల కోసం పెరుగుతున్న డిమాండ్
- భవిష్యత్తు సాంకేతిక ప్రపంచంలో యువత పాత్ర

ప్రతి సంవత్సరం నవంబర్ 17న జరుపుకునే అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం 1939లో చెక్ విద్యార్థుల చేసిన త్యాగాన్ని స్మరించుకోవడం మాత్రమే కాదు, విద్యార్థుల హక్కుల కోసం ప్రపంచం ఏకమవ్వాల్సిన అవసరాన్ని కూడా గుర్తుచేస్తుంది. నాజీ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిలబడ్డ ఆ విద్యార్థుల ధైర్యసాహసం, అకడమిక్ స్వేచ్ఛ కోసం సాగిన ఆ ఉద్యమం ప్రపంచ విద్యా చరిత్రలో శాశ్వత స్ఫూర్తిగా నిలిచింది. అప్పటి పోరాటం అప్పటి వరకే కాదు విద్యార్థుల స్వరం నలుగురి అభివృద్ధికి ఎంత కీలకమో మానవజాతికి తెలియజేసింది.

ఇప్పుడు ప్రపంచం కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, విద్యార్థుల పరిస్థితి కూడా పూర్తిగా మారిపోయింది. అత్యాధునిక సాంకేతికతతో విద్య అందరికి చేరువైనట్టు కనిపించినా, అది అసమానతల్ని కూడా పెంచుతోంది. డిజిటల్ యాక్సెస్ లేని విద్యార్థులు వెనుకబడిపోతున్న పరిస్థితి స్పష్టమవుతోంది. మరోవైపు, గ్లోబల్ పోటీ పెరిగిన కొద్దీ విద్యార్థుల మానసిక ఆరోగ్యం సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సమస్యలపై ప్రపంచం సీరియస్‌గా చర్చించాల్సిన సమయం వచ్చిందిబీ అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం ఆ చర్చకు వేదికగా నిలుస్తోంది.

నాణ్యమైన విద్య అందరికీ లభించాలన్న లక్ష్యం ఇంకా చాలా దేశాలకు దూరంగా ఉంది. అభ్యాస పద్ధతులు మారుతున్నప్పటికీ, విద్యలో సమానత్వం ఇంకా చేరని లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా బలహీన వర్గాలు, జాతీయతాధారిత వివక్ష ఇలాంటి అనేక కారణాలు విద్యార్థుల అవకాశాలను తగ్గిస్తున్నాయి. ఈ సందర్భంలో విద్యార్థుల దినోత్సవం ప్రపంచ ప్రభుత్వాలకు, విద్యాసంస్థలకు ఒక హెచ్చరిక చదువు అందరికీ చేరాలని, అందరికీ సమాన అవకాశాలు ఉండాలని.

సాంకేతిక విప్లవం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు తెచ్చినా, కొత్త భయాలను కూడా తెచ్చింది. కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, రోబోటిక్స్ భవిష్యత్తు ఉద్యోగాల రూపురేఖలు వేగంగా మారుతున్నాయి. ఈ మార్పులకు యువత సిద్ధంగా ఉండాలంటే పాత విద్యా పద్ధతులు సరిపోవు. కొత్త నైపుణ్యాలు, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన ఇవి తప్పనిసరి అయ్యాయి. విద్యార్థులు సంప్రదాయ చదువుకు మించి గ్లోబల్ మార్పుల్ని అర్థం చేసుకోగలగాలి.

ప్రపంచ రాజకీయాల్లో యువత పాత్ర విస్తృతమవుతోంది. వాతావరణ మార్పులు నుంచి మానవ హక్కుల వరకు ప్రతి విషయంపై విద్యార్థులు గళం వినిపిస్తున్నారు. సోషల్ మీడియా వారికి ఒక ఆయుధంలాంటిది అయింది. వారి ఆలోచనలు, ప్రశ్నలు, నాయకత్వ గుణాలు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే విద్యార్థుల భద్రత, స్వేచ్ఛ, ఆలోచనా స్వతంత్రత కాపాడటం అత్యంత ముఖ్యమే. సమాజ మార్పులో విద్యార్థుల చైతన్యం అవసరమే కాదు. అనివార్యం కూడా.

ఈ నేపథ్యంలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం అందించే సందేశం స్పష్టమైనది: విద్యార్థులు ఉన్నచోటే దేశ భవిష్యత్తు ఉంటుంది. వారి శక్తి, వారి కలలు, వారి ధైర్యం. వాళ్లను రక్షించడం, చదువు అందించడం, మార్గనిర్దేశం చేయడం. ఇవి సమాజం మొత్తం భాగస్వామ్యం కావాల్సిన పనులు. ప్రపంచం మారుతున్నా, విద్యార్థుల విలువ మాత్రం మారకూడదు. ఎందుకంటే రేపటి ప్రపంచాన్ని తీర్చిదిద్దేది వారి చేతులే.

## యాగంటిస్వామిని దర్శించుకున్న కాటసాని



మనగళం, బనగానపల్లె : నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమ మహేశ్వర స్వామిని సోమవారం వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వెండి హారతిపలక ను ఆలయ అధికారుల సమక్షంలో సమర్పించారు. అనంతరం “ఉమమహేశ్వర నిత్యాన్నదాన సంస్థ” ద్వారా ఉమ మహేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## బీజేపీ బలోపేతమే లక్ష్యం



మనగళం, కోడుమూరు : బీజేపీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర నాయకులు ప్రణాళికలు రూపొందించారని, ఆ దిశగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ తెలిపారు. కోడుమూరు బీజేపీ కార్యాలయంలో ప్రవాస యోజన జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మురళికృష్ణ, వేల్పుల గోపాల్ తదితరులు హాజరయ్యారు. అంతర్గత సమావేశంలో భవిష్యత్ ప్రణాళికలపై నాయకులు చర్చించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎన్డీఏ కూటమి పథకాలను పేదలకు అందేలా నాయకులు చైతన్య పరచాలన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా నాయకులు ముందుకు సాగాలని సూచించారు.

## అమెరికా నుంచి ఎల్‌పీజీ దిగుమతి..



న్యూఢిల్లీ, నవంబర్ 17 మన గళం:: దేశంలో ఇంధన భద్రతను బలోపేతం దిశగా కేంద్రం ముందడుగు వేసింది. ఇందుకోసం అమెరికా నుంచి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ గుమతి చేసుకోవడానికి గానూ.. భారత్ మొదటి నిర్మాణాత్మక, దీర్ఘకాలిక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ చరిత్రాత్మక ఒప్పందం గురించి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రకటించారు.ఈ ఒప్పందంలో భాగంగా 2026 ఏడాదికి యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచి 2.2 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని దిగుమతి చేసుకోనున్నట్టు మంత్రి తెలిపారు. ఇది దేశంలోని వార్షిక దిగుమతుల్లో సుమారు 10 శాతానికి సమానం. దీనివల్ల దేశ ప్రజలకు అందుబాటు ధరకే ఎల్‌పీజీ అందించేందుకు మార్గం సుగమం కానుందని ఆయన అన్నారు. ఈ విషయమై కొన్ని నెలలుగా.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ , హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలకు చెందిన అధికారుల సంయుక్త బృందం.. అమెరికా ఉత్పత్తిదారులతో చర్చలు జరిపినట్టు పురీ వెల్లడించారు.

## నేటి నుంచి వెలుగోడులో తితిదే ధార్మిక కార్యక్రమాలు



మనగళం, వెలుగోడు : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణం, రాజావీధిలో వెలసిన శ్రీరామాలయంలో ( అమ్మవారిశాల ప్రక్కన) ప్రముఖ పురాణపండితులు శ్రీనివాస రామానుజదాసుచే మంగళవారం సాయంత్రం 6 గం. నుండి శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సత్సంగం సభ్యులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ సనాతన వైదిక ధర్మాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేయాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానములు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెలుగోడులోని వివిధ ధార్మిక సంస్థలు, భజన బృందాలు, సాంస్కృతిక బృందాలు ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు లాలం శ్రీనివాసులు, వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం కార్యదర్శి తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అధ్యక్షులు లాలం సుధాకర్, సత్సంగం సభ్యులు టి. కళ్యాణి, శారదమ్మ, లక్ష్మీదేవి, మల్లీశ్వరి, కలావతి, లక్ష్మిసుభాషిణి, శారదా, సుచిత్ర, పుష్పావతి, సత్యావతి, లత, కాంతమ్మ, దేవలక్షుమ్మ, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీసీఎస్ లేఆఫ్స్‌లో ట్విస్ట్..

న్యూఢిల్లీ, నవంబర్ 17 మన గళం: భారత ఐటీ రంగంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు కష్టాలు ఎదురవుతూనే ఉన్నాయి. ఆ మధ్య త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించిన సమయంలో.. ఉద్యోగుల తొలగింపునపై కూడా ప్రకటన చేసింది. దాదాపు 2 శాతం వరకు ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంఖ్య సుమారు 20 వేల వరకు ఉందని పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. టీసీఎస్ ఉద్యోగుల సంఖ్య మొత్తంగా త్రైమాసికం ప్రాతిపదికన చూస్తే.. 20 వేల మంది వరకు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే ఇప్పుడు ఆ సంస్థను చిక్కుల్లో పడేసింది. తమ ఉద్యోగుల తొలగింపు విధానాల కారణంగా వివాదంలో చిక్కుకుంది. ఇప్పుడు పుణె లేబర్ కమిషనర్ నుంచి టీసీఎస్‌కు సమన్లు జారీ అయ్యాయి.ఐటీ ఉద్యోగుల సంఘం అయిన నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ నుంచి ఎన్నో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో లేబర్ కమిషనర్ చర్య తీసుకుంది. బాధిత ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొంది. గత కొన్ని నెలలుగా టీసీఎస్ ఉద్యోగుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది.ఫిర్యాదుల్లో ప్రధాన అంశాల విషయానికి వస్తే.. ఆకస్మిక తొలగింపులు, బలవంతంగా రాజీనామాలు చేయించడం, చట్టబద్ధంగా రావాల్సిన బకాయిల్ని నిరాకరించడం, నియంతృత్వ విధానాలు వంటివి ఉన్నట్లు వివరించింది. తమకు అందిన డాక్యుమెంటేషన్‌ను సమీక్షించిన తర్వాతే అధికారులకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఉద్యోగులకు సహాయం చేసినట్లు నైట్స్ స్పష్టం చేసింది. ఇక్కడ అధికారుల చర్యలు.. ‘ప్రతి యజమాని చట్టబద్ధమైన ప్రక్రియను పాటించాలి, కార్మిక చట్టాల్ని ఉల్లంఘించొద్దనే దానిని’ బలపరుస్తున్నట్లు పేర్కొంది.ఈ విషయంపై నవంబర్ 18న విచారణ జరగనుంది. తాజా పరిణామం ఐటీ రంగంలోని ఉద్యోగుల హక్కులపై చర్చను తిరిగి ప్రారంభించింది. ఈ సందర్భంగా.. ఇలాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఉద్యోగులు అంతా ముందుకు వచ్చి తమ హక్కుల గురించి పోరాడాలని నైట్స్ ప్రోత్సహిస్తోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని 6 అతిపెద్ద ఐటీ కంపెనీలు అన్నీ కలిపి కేవలం 952 మంది ఉద్యోగుల్ని మాత్రమే చేర్చుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. ఇది అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 77 శాతం తగ్గింది. ఇక్కడ ప్రధానంగా టీసీఎస్‌లోనే ఉద్యోగుల సంఖ్య తగ్గింది. మిగతా 5 కంపెనీలన్నీ కలిపి 20 వేల మందికిపైగా నియమించుకున్నాయి.ఇదే సమయంలో సైలెంట్ లేఆఫ్స్ అనే మరో అంశం తెరపైకి వచ్చింది. దీని కారణంగా.. ఈ సంవత్సరం సుమారు 50 వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. చాలా వరకు పెద్ద, మధ్య స్థాయి టెక్ కంపెనీలు ఉద్యోగుల్ని.. సైలెంట్‌గా రాజీనామాలు చేయాలని.. ఇతర చోట్ల ఉద్యోగాలు చూసుకోవాలని బలవంతం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 2023-24 మధ్య ఇలాంటి కారణాలతో.. 25 వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారని తెలిసింది. ఇది 2025లో రెట్టింపు అవుతుందని భావిస్తున్నారు.

## 42 మంది యాత్రికులు సజీవ దహనమైన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోట్ల

మన గళం డోన్ మక్కా నుండి మదీనాకు వెళుతున్న ఉమ్రా యాత్రికుల బస్సుఎదురుగా వచ్చిన డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడం వల్లుభయానక అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమై, అందులో ప్రయాణిస్తున్న 42 మంది యాత్రికులు సజీవదహనమై దారుణంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రాంతమంతా విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ హృదయ విదారక సంఘటనపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన యాత్రికుల కుటుంబాలకు ఆయన గాఢ సానుభూతిని తెలియజేసి, ఈ ప్రమాదం పట్ల లోతైన విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు.యాత్రికుల భద్రతకు మరింత బలమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరల జరుగకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలకు అల్లాహ్ ధైర్యం ప్రసాదించాలని దుఆ చేశారు.



# కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా నంద్యాలను తీర్చిదిద్దాలి

మనగళం, నంద్యాల: నంద్యాలను కుష్ఠ వ్యాధి గ్రహీత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులతో కలిసి జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి నవంబర్ 30 వరకు కుష్ఠ వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు సిబ్బంది పకడ్బందీగా చేపట్టి జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కుష్ఠ వ్యాధి "మైకో బ్యాక్టీరియం లెప్రే" అను బ్యాక్టీరియా వలన వస్తుందన్నారు. ఈ క్రిములు తుమ్మడం, దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.



# ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన సర్వేను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ లోపల పూర్తి చేయాలన్నారు. ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమం జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మండలాలన్నీ చాలా వెనుకబడి ఉన్నాయని, హౌసింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలంటే తప్పకుండా ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు డి ఎల్ డి వో లు పంచాయతీరాజ్ ఎస్ ఈ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వే పనులను పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 2025-26, సంవత్సరానికి సంబంధించి వచ్చే మార్చి 31వ తేదీ లోపల పన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు. నంద్యాల జిల్లాలో 3,14,652 ఇల్లకు సంబంధించి 10.51 కోట్లు పన్ను వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం రూ. 9,74,000/- పన్ను వసూలు చేయడం జరిగిందని మిగతా మొత్తం పన్ను వసూలు చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు జూనియర్ అసిస్టెంట్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.



# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

**- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్**



మనగళం, నంద్యాల: రైతుల సంక్షేమానికి కూటమి సర్కార్ అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. నంద్యాల స్థానిక పాలకేంద్రం పక్కన ఉన్న మురారి కాటన్ మిల్ ప్రాంగణంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా పత్తి రైతులకు సరైన మద్దతు ధర లభించేలా ఈ కొనుగోలు కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దళారుల వ్యవస్థను తొలగించి, పారదర్శకతతో కూడిన కొనుగోళ్లను ప్రోత్సహించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేరుగా కేంద్రంలో పత్తిని విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండీ ఫయాజ్, చాబోలు ఇలియాస్, బద్రి శెట్టి రవి, రంగ ప్రసాద్, జనసేన పబ్బతి రవి, విజయ గౌరీ, కాల్వ శీను, ధనుంజయ, డైరెక్టర్ మునియర్ ఖలీల్, నంద్యాల మార్కెట్ యార్డ్ అధికారులు, మిల్లు ఓనర్లు, స్థానిక రైతులు, మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలూరులో బిజెపి విజయానికి కృషి చేస్తా, గుమ్మనూరు నారాయణ.





( ఆలూరు మనగళం ): ఆలూరు మండల కేంద్రంలో గుమ్మనూరు నారాయణ, సతీమణి బీజేపీ నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ సమక్షంలో బీజేపీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని గుమ్మనూరు నారాయణ తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో వైసీపీ ఓటమి కాయమని జోష్యం చెప్పారు. రానున్న రోజుల్లో భారీ ఎత్తున నియోజకవర్గ పరిధిలోని ఇతర పార్టీల నుండి బిజెపి పార్టీలోకి భారీఎత్తున వలసలు ఉంటాయి అని ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మాతోట రామకృష్ణ, ఉపాధ్యక్షులు వెంకటరాముడు, గుమ్మనూరు కమలమ్మ, ఆలూరు జడ్పీటీసీ ఏరూరు శేఖర్, అరికేరి సర్పంచ్ నాగరాజు, శ్రీధర్, ముసనపల్లి సర్పంచ్ సోమన్న, కొగిలాతోట మరియు ఇతర సర్పంచులు, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఈపీఎఫ్ సంస్థ నుంచి భారీగుడ్ న్యూస్..!

న్యూఢిల్లీ, నవంబర్ 17, మనగళం,: పిఎఫ్ ఉద్యోగుల కనీస పెన్షన్ మొత్తం పెరగనుంది. ఉద్యోగుల పెన్షన్ పథకంలోని కనీస పెన్షన్ పెంపు ప్రకటన కేంద్ర ప్రభుత్వంనుంచి ఎప్పుడైనా రావొచ్చు. దీనివల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు లాభం చేకూరుతుంది. పెన్షన్ పథకం కింద నెలకు కనీస పెన్షన్‌ను రూ.5,500కు పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.1,000 మాత్రమే అందుతోంది. ఇది అమల్లోకి వస్తే కనీస పెన్షన్ రూ.4,500 మేర పెరుగుతుంది. ఉద్యోగి సంఘాలు ఈ పెంపును డిమాండ్ చేస్తున్నాయి. రాబోయే విశ్వస్థుల మండలి సమావేశంలో దీనిని ఆమోదించే అవకాశముంది. అయితే ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉద్యోగుల పెన్షన్ పథకం కింద రూ.1,000 కనీస పెన్షన్ అందుతోంది. దీన్ని పెంచాలని చాలా కాలంగా డిమాండ్ కొనసాగుతోంది. ఈ ప్రతిపాదనను మండలి సమావేశంలో ఆమోదించవచ్చు. ప్రస్తుతం దాదాపు 78 లక్షల మంది ఉద్యోగులు ఈ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. ఉద్యోగి సంఘాలు పెన్షన్ పెంపు కోరుతూ కార్మిక%-%ఉపాధి శాఖకు విజ్ఞప్తి కూడా చేశాయి. అయితే ప్రభుత్వం ఇంకా అంగీకారం తెలపలేదు. ప్రభుత్వం ఏవైనా మార్పులు చేస్తే అది 11 సంవత్సరాల తర్వాత జరుగుతున్న పెంపు అవుతుంది. చివరిసారిగా 2014లో కనీస పెన్షన్‌ను రూ.1,000కి పెంచారు. ఈ పథకం కింద పెన్షన్ పొందడానికి కొన్ని అర్హతలు ఉన్నాయి. ఉద్యోగి కనీసం ఈ సంస్థ సభ్యుడిగా ఉండాలి. పెన్షన్ ప్రయోజనాలు 58 సంవత్సరాల తరువాత ప్రారంభమవుతాయి. ప్రస్తుతం ఈ సంస్థ అనేక లక్షల మంది ఉద్యోగులకు నెలవారీ పెన్షన్‌లు అందిస్తోంది.

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయొద్దు

- అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి
- నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలి
- భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల: పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్హాల్ నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డీఆర్ఓ రామునాయక్, ఎస్డిసిలు, డీఆర్డిఎ పీడి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అర్జీలను నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఉండాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించి రీ ఓపెన్ కి తావు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అలా పరిష్కరించడం వల్ల ప్రజలకు అధికారులపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడాలన్నారు. ఇకనుంచి జిల్లా అధికారులు పిజిఆర్ఎస్ అర్జిలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

# ఉమ్రా యాత్రలో విషాద దుర్ఘటన దురదృష్టకరం

మనగళం, నంద్యాల : సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పై ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవిత్ర ఉమ్రా యాత్ర లో భాగంగా, సౌది అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి. మీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడంవల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటన లో హైదరాబాద్ తో పాటు, తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు .మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# భారీగా పడిపోయిన టాటా స్టాక్..

న్యూఢిల్లీ, నవంబర్ 17,మనగళం, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ లిమిటెడ్ షేర్లు సోమవారం సెషన్‌లో ఒక్కసారిగా కుదేలయ్యాయి. కిందటి సెషన్‌లో ఈ స్టాక్ ధర రూ. 391.20 వద్ద ముగియగా.. ఇవాళ దాదాపు 2 శాతానికిపైగా నష్టంతో సెషన్ ప్రారంభించింది. అంతటితో ఆగకుండా ఇంట్రాడేలో ఒక దశలో ఏకంగా 7 శాతానికిపైగా పతనమై రూ. 363 వద్ద సెషన్ కనిష్టాన్ని నమోదు చేసింది.ప్రస్తుతం వార్త రాసే సమయంలో (మధ్యాహ్నం 1.30 గంటలకు) 5 శాతం నష్టంతో రూ. 370 స్థాయిలో కదలాడుతోంది. ఇవాళ నమోదు చేసిన రూ. 363 స్టాక్ 52 వారాల కనిష్ట ధర. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 419 గా ఉంది. ఇక ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 1.44 లక్షల కోట్లుగా ఉంది. గత కొద్ది రోజులుగా చూస్తే ఈ స్టాక్ పతనం అవుతూనే ఉంది.5 రోజుల్లో 8 శాతానికిపైగా ధర తగ్గింది. నెల వ్యవధిలో 5 శాతం పతనమైంది. 6 నెలల్లో 15 శాతానికిపైగా నష్టపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 17 శాతానికిపైగా పడిపోయింది. ఏడాదిలో 20 శాతం తగ్గింది. ఐదేళ్ల వ్యవధిలో మాత్రం ఈ స్టాక్ 265 శాతం వరకు పుంజుకుంది. స్వల్ప వ్యవధిలో మాత్రం నష్టాల్నే మిగిల్చింది.ఇక్కడ షాకింగ్ విషయం ఏంటంటే.. తాజాగా ఈ కంపెనీ 2025-26 ఆర్థిక సంవత్సరంలో క్యూ2 (జులై- సెప్టెంబర్ త్రైమాసికం) ఫలితాల్ని ప్రకటించింది. ఇక్కడ ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం రూ. 76,170 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే లాభం ఇక్కడ రికార్డు స్థాయిలో 2110 శాతం పెరిగింది. అయితే ఇక్కడే చిన్న సాంకేతిక సర్దుబాటు ఉంది. వన్ టైమ్ నోషనల్ గెయిన్ రూ. 82,616 కోట్లుగా ఉంది. లేకపోతే వాస్తవానికి ఇక్కడ నష్టం రూ. 6,368 కోట్లుగా రావాల్సి ఉంది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో ఉన్న రూ. 3056 కోట్లతో పోలిస్తే చాలా తక్కువ. ఓవరాల్ రెవెన్యూ 13.5 శాతం తగ్గి రూ. 72,349 కోట్లుగా నమోదైంది.ప్రధానంగా తన లగ్జరీ వెహికిల్ బిజినెస్ అయిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ సేల్స్ క్షీణించడంతోనే జరిగిందని తెలిసింది. ఆ మధ్య జరిగిన సైబర్ ఇన్సిడెంట్.. అమ్మకాలపై ప్రభావం చూపిందని కంపెనీ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పలు బ్రోకరేజీలు ఈ స్టాక్ రేటింగ్ తగ్గిస్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్లు షేర్లను విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.టాటా మోటార్స్.. ఇటీవల 2 కంపెనీలుగా విడిపోయిన సంగతి తెలిసిందే. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ కలిసి.. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ లిమిటెడ్‌గా మారగా.. కమర్షియల్ వాహన విభాగం టాటా మోటార్స్ లిమిటెడ్ (టాటా మోటార్స్ కమర్షియల్ వెహికిల్స్ లిమిటెడ్) అయింది. అక్టోబర్ 1 నుంచే కంపెనీ విభజన అమల్లోకి వచ్చింది. ఇక్కడ షేర్లు సర్దుబాటు అయ్యాయి.ఇటీవలే టాటా మోటార్స్ కమర్షియల్ లిమిటెడ్ స్టాక్ కూడా లిస్టింగ్ అయ్యింది. ఇక్కడ అక్టోబర్ 14లోపు టాటా మోటార్స్‌లో ఈక్విటీ షేర్లు ఉన్న వారికి అంతే మొత్తంలో షేర్లు కూడా వచ్చాయి. ఈ స్టాక్ మాత్రం 30 శాతం వరకు ప్రీమియం నమోదు చేసింది. ఇవాళ కూడా ఇంట్రాడేలో 2 శాతానికిపైగా పెరిగి రూ. 325 స్థాయిలో ట్రేడవుతోంది

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 17.11.2025) శ్రీ బి. సుధాకర్ మరియు వారి బృందం, కర్నూలు వారిచే మృదంగలయ విన్యాసం కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ మృదంగలయ విన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేయబడ్డాయి. ఈ లయవిన్యాసంలో వాతాపి గణపతింభజే, భో...శంభో, ఎందరో మహానుభావులు, హిమగిరి తనయే తదితర కీర్తనలను బి.కె. సుధాకర్ తదితరలు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారం శ్రీ కె. సుధాకర్, తబలా సహకారాన్ని వెంకటేష్, వయోలిన్ సహకారాన్ని యశ్వంత్, కీబోర్డు సహకారాన్ని బాలస్వామి, తాళం సహకారాన్ని గీతాంజలి అందించనునారు. రెండవ కార్యక్రమంలో భాగంగా శ్రీ విజయగౌరి మరియు వారి బృందం, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, ప్రవచనాలు, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.







కార్తీకదీపోత్సవం పై ప్రవచన కార్యక్రమం కార్తికమాసం ధార్మిక కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు (17.11.2025) కార్తీక నాల్గవ సోమవారం సందర్భంగా పుష్కరిణీ వద్ద కార్తీకదీపోత్సవంపై ప్రవచన కార్యక్రమాన్ని మరియు లక్షదీపోత్సవంపై ప్రత్యక్ష వ్యాఖ్యానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో డా. డి. హయగ్రీవాచార్యులు, నంద్యాల వారు కార్తీకదీపోత్సవంపై ప్రవచనాన్ని వినిపించనున్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు





మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (17.11.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.



కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# కార్తీకమాసోత్సవాలు





మనగళం శ్రీశైలం : కార్తీకమాసంలో నాల్గవ సోమవారమైన ఈ రోజు ( 17.11.2025) భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.

దర్శనం ఏర్పాట్లు

కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

దర్శనం ఏర్పాట్లు

వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంత్రం గం.4.00ల వరకు దర్శనాలను కొనసాగించడం జరుగుతోంది. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి దర్శనాలు కొనసాగుతాయి.

అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని,ఆది,సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది. సిబ్బందికి ప్రత్యేక విధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

క్యూలైన్లలో అల్పాహారం

కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్ లో వేచివుండే భక్తులకు ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను కూడా అందజేయడం జరిగింది. అలాగే భక్తులకు అల్పాహారంగా పులిహోర, పెరుగన్నం కట్టుపొంగలి, మంచినీరు మరియు బిస్కెట్లు అందజేయబడుతున్నాయి.

కార్తీకదీపోత్సవం

భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

అన్నప్రసాద వితరణ

భక్తులకు అన్నప్రసాదవితరణభవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

లడ్డు ప్రసాదాలు

కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేయబడుతున్నాయి.

# లక్షదీపోత్సవం - పుష్కరిణి హారతి





మనగళం శ్రీశైలం : కార్తిక నాలగవ సోమవారం సందర్భంగా ఈ రోజు (17.11.2025) పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్స్రం మరియు పుష్కరిణిహారతిని నిర్వహిస్తోంది. లోకకల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

లక్షదీపోత్సవం

ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

పుష్కరిణి హారతి (దశవిధ హారతులు)

ఈ రోజు సాయంత్రం (17.11.2025) గం. 6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుంది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి.

దశహారతులు – దర్శనఫలం

1.ఓంకారహారతి : పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి.

2.నాగహారతి : ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

3.త్రిశూలహారతి :

ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి.

4నందిహారతి : ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.

5.సింహహారతి :ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

6. సూర్య హారతి :ఈ సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.

7.చంద్రహారతి : ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

8.కుంభహారతి :ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

9.నక్షత్రహారతి :ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.

10. కర్పూరహారతి : ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి.

# హైదరాబాద్ వారి చే సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (16.11.2025) శ్రీమతి పద్మ హేమమాలిని మరియు వారి శిష్య బృందం, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నం, కంజదళాయతాక్షి, సాంబశివ, శివాష్టకం, అంబాష్టకం తదితర గీతాలకు శ్రీదేవి, లక్ష్మీమేఘన తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ సత్యశ్రావణి నృత్యనికేతన్, రాజమండ్రి వారిచే సంప్రదాయనృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతింభజే, శివతాండవం, ప్రణవం, కాలభైరవాష్టకం, ఓం నమశ్శివాయా తదితర గీతాలకు భార్గవి, కల్యాణి, లక్ష్మీ ప్రసన్న, రమ్యశ్రీ, లలిత, శ్రావణి, చైత్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. మూడవ కార్యక్రమములో భాగంగా శ్రీ బాలరాజరాజేశ్వరీ కూచిపూడి నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయనృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అరికేరి అంబేద్కర్ గురుకులంలో...

# పెత్తనం చాలాయిస్తున్న పంతులు..








( ఆలూరు మనగళం ) : కర్నూలు జిల్లా, ఆలూరు మండలం, అరికేర డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర వసతి గృహంలో పిల్లల ఆగచట్లు అంతయింత కాదు. వాహనాలు కడిగిస్తూ, గొడ్డు చాకిరీ చేయిస్తున్న ఉపాధ్యాయులు ఆర్ట్ టీచర్ అచ్చయ్య గురుకులంలో స్వతహాగా కిరాణం స్టోర్ ను నిర్వహిస్తున్న ఆర్ట్ టీచర్ అచ్చయ్య. కిరాణం నడపవచ్చా అని ప్రశ్నించిన విలేకరులపై అసభ్యపదజాలం వాడుతున్నారు. మేము స్పెషల్ టీచర్స్ మాకు గతంలో 1985లో గవర్నమెంట్ కిరాణం పెట్టుకోవచ్చని జీవో విడుదల చేశారని చెప్పారు. దీనికి మద్దతు ప్రిన్సిపల్ మనోహర్ రాజు అంగీకారం తోనే తినుబండారాల షాప్ ను నిర్వహిస్తున్నాను అని తెలిపారు. డిసిఓ ఆదేశాలు మేరకు ఇక్కడ ఉన్నటువంటి షాపు ఏదైతే ఉందో వాళ్లందరూ నేను చెప్పిన విధంగానే మసులుకోవాలని ఇది డీసిఓ ఆదేశాలని సమాధానం ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ మనోహర్ రాజును వివరణ కోరగా అచ్చయ్య ఆర్ట్ టీచర్ చెప్పిన ప్రతి విషయం వాస్తవమేనని అచ్చయ్యకు వత్తాసు పలికారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు ఇక్కడ మేము 1994 నుండి 1999 వరకు నేను ఇక్కడ చదువుకున్నాను. ఇప్పుడు నా కుమారులను కూడా ఇక్కడే చదివిస్తున్నాను. కానీ ఇక్కడ టీచర్లు ప్రవర్తన అంతగా బాగోలేదు, నేను గత నెలలో ఇదే విషయమై డీసిఓ కి స్పందన కార్యక్రమంలో వివరణ కోరగా, మేడం స్పందిస్తూ గురుకులం తనిఖీ చేస్తామని తెలియజేశారు. ఇక్కడ బోధనపరమైన ఆర్ట్ టీచర్ అచ్చయ్య, పిల్లల మధ్యలో అనవసరమైన అల్లర్లు సృష్టిస్తూ, పిల్లల మధ్యల తగాదాలు పెడుతూ పిల్లలపై తప్పుగా ప్రవర్తిస్తున్నారని ఆయన తెలిపారు.

## భారత్ మ్యాచ్‌లో పాక్ ఆటగాడి ఓవర్ యాక్షన్




ముంబై,నవంబర్ 17,మనగళం 'కుక్క తోక వంకర' అనే సామెత అందరికి సుపరిచితమే. ఈ మాట కొందరికి బాగా సరిపోతుంది. ముఖ్యంగా క్రికెట్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లకు బాగా సరిపోతుంది. కారణంగా.. వారికి ఎన్ని షాకులు తగిలిన.. వారి వక్ర బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. ఆసియా కప్2025లో వరుసగా మూడు మ్యాచుల్లో భారత్ చేతిలో పాక్ ఘోరంగా ఓడింది. ఆ టోర్నీలో భారత్ తో జరిగిన మ్యాచుల్లో రవూఫ్ లాంటి పాక్ ప్లేయర్లు ఫీల్డింగ్ సమయంలో బాగా ఓవరాక్షన్ చేశారు. వారికి బ్యాట్‌తో మన ప్లేయర్లు బుద్ధి చెప్పడమే కాకుండా.. పాక్ ను చిత్తుగా ఓడించి.. ఆసియా కప్ ను సొంతం చేసుకున్నారు. ఇంత అవమానం జరిగిన పాక్ ప్లేయర్ల బుద్ధి మారడం లేదు. ఏదైనా విజయం సాధిస్తే, వికెట్ తీస్తే సంబరం అనే పరిధిలో చేసుకోవాలి.. కానీ పాక్ ప్లేయర్లు శృతిమించి ప్రవర్తించారు. ఏసీసీ మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ లో భాగంగా భారత్ తో జరిగిన మ్యాచ్ లో పాక్ ప్లేయర్ ఓవరాక్షన్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఏసీసీ మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ లో భాగంగా ఆదివారం దోహాలోని వెస్ట్ ఎండ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా పాకిస్తాన్ షాహీన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో భారత్ ఓటమి పాలైంది. భారత్ నిర్దేశించిన 137 పరుగుల లక్ష్యాన్ని పాక్ కేవలం రెండు వికెట్లు కోల్పోయి 13.2 ఓవర్లలో ఛేదించింది. ఓపెనర్ మాజ్ సదాఖత్ (75) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ లో విజయం అనేది ఎవర్నో ఒకర్ని వరించాలి. అది సహజం. కానీ, ఈ మ్యాచ్‌లో భారత ఇన్నింగ్స్ సందర్భంగా పాక్ స్పిన్నర్ సాద్ మసూద్ ఓవరాక్షన్ చేశాడు. ఈ మ్యాచ్ లో ఇండియా-ఎ వైస్ కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ నమన్ ధీర్ మంచి ఫామ్ లో కన్పించాడు.దీంతో అతడిని ఎలాగైనా ఔట్ చేయాలని పాక్ కెప్టెన్.. సాద్ మసూద్‌ను ఎటాక్‌లో తీసుకొచ్చాడు. దీంతో మసూద్ వేసిన 8వ ఓవర్ బౌలింగ్‌లో నమన్ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఈ క్రమంలో మసూద్ సెలబ్రేషన్స్ శ్రుతిమించాయి. ధీర్ వైపు చూస్తూ ఇక ఆడింది చాలు అన్నట్లు సీరియస్‌గా చేతితో సైగలు చేశాడు. నమన్ మాత్రం అతడితో ఎటువంటి వాగ్వాదానికి దిగకుండా సైలెంట్ గా గ్రౌండ్ ను వదిలి వెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇది చూసిన నెటిజన్లు పాక్ ప్లేయర్ల తీరు అంతేనని కామెంట్లు పెడుతున్నారు. కచ్చితంగా మసూద్‌కు భారత్ ప్లేయర్లు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేస్తారని ఓ నెటిజన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## హెడ్‌కోచ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ గుంగూలీ అడ్వైజ్



మనగళం: కోల్‌కతాలో జరిగిన భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ మూడు రోజుల్లోనే ముగిసింది. టెంబా బావుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా జట్టు 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈ పిచ్ నుంచి ఫాస్ట్ బౌలర్లతో పాటు స్పిన్నర్లు ఇద్దరికీ సహకారం అందించినా వివాదానికి దారి తీసింది. అయితే, టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ పిచ్‌పై స్పందించేందుకు నిరాకరించాడు. జట్టు కోరుకున్న వికెట్ అదేనని తెలిపాడు. ఈ క్రమంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ వ్యవహారంపై స్పందించాడు. గంభీర్‌తో పాటు టీమ్ మేనేజ్‌మెంట్‌కు పలు సూచనలు చేశారు.

ఇందులో వివాదం లేదు..

జట్టు మేనేజ్‌మెంట్ ఏకపక్ష పిచ్‌ను సిద్ధం చేయాల్సిన అవసరం లేదని.. టీమ్ మేనేజ్‌మెంట్ సైతం జట్టు బౌలర్లపై నమ్మకం ఉంచాలని సూచించాడు. కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ క్యూరేటర్‌ను అలాంటి పిచ్‌ను సిద్ధం చేయమని కోరినట్లు గంగూలీ వెల్లడించారు. ఇందులో ఎలాంటి వివాదం లేదని.. అయితే, ఇది అత్యుత్తమ టెస్ట్ పిచ్ కాదన్నారు. భారత్ కనీసం 120 పరుగులు చేసి ఉండాల్సిందని పేర్కొన్నాడు. గంభీర్ స్వయంగా తనకు అలాంటి పిచ్ కావాలని చెప్పాడని.. క్యూరేటర్‌కు కూడా సూచించినట్లుగా గంగూలీ తెలిపాడు. కోచ్ గంభీర్ పర్యవేక్షణలో భారత జట్టు న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో చేసిన అదే తప్పును మరోసారి చేసింది. మూడు స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌లను తయారు చేసినా.. టీమిండియా 3-0 తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఆ సిరీస్ నుంచి టీమిండియా పాఠాలు నేర్చుకోకుండా.. గత ఆరు నెలల్లో స్వదేశంలో జరిగిన ఆరు టెస్టుల్లో నాలుగింట్లో ఓడిపోయింది.

బౌలర్లపై నమ్మకం ఉంచాలి..

మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో గంభీర్ పిచ్ భారత జట్టు కోరుకున్నదేనని ఒప్పుకున్నాడు. కానీ, గంభీర్ వ్యాఖ్యలను గంగూలీ అంగీకరించలేదు. తాను గంభీర్‌ను గౌరవిస్తానని.. ఇంగ్లండ్‌లో వన్డేలు, టీ20ల్లో టీమిండియా అద్భుతంగా అతని పర్యవేక్షణలో రాణించింది. కానీ, మనం మంచి, సమతుల్య పిచ్‌లపై ఆడాలని సూచించాడు గంగూలీ. బౌలర్లను, ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ వంటి మ్యాచ్ విన్నర్లను విశ్వసించాలంటూ చెప్పాడు. 'మనం బుమ్రా, సిరాజ్, షమీలను నమ్మాలి. మన స్పిన్నర్లు కూడా టెస్టులు గెలుస్తారు. పిచ్‌ను ఏకపక్షంగా మార్చాల్సిన అవసరం లేదు' అని తెలిపాడు. చివరగా గంగూలీ మాట్లాడుతూ 'మూడు రోజుల్లో కాదు.. ఐదురోజుల్లో టెస్టు మ్యాచులు గెలవండి' అంటూ హితవు పలికాడు. బ్యాట్స్‌మెన్, బౌలర్లు ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించే పిచ్‌లపై భారత్ ఆడాలని, ఆటను ఉత్తేజపరిచేలా, సమతుల్య పరిస్థితుల్లో జట్టు గెలవడం నేర్చుకోవాలని కోరుకుంటున్నట్లుగా గంగూలీ స్పష్టం చేశాడు.

## ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ముంబై,నవంబర్ 17, మనగళం: ఐపీఎల్ 2026కు ముందు రాజస్థాన్ రాయల్స్ తమ కోచింగ్ స్టాఫ్‌లో కీలక మార్పులు చేసింది. ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కరను రాజస్థాన్ నియమించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని సంగక్కర భర్తీ చేయనున్నాడు.హెడ్ కోచ్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కూడా బాధ్యతలు చేపట్టనున్నాడు. సంగక్కర ఇదే ఫ్రాంచైజీకి 2021 నుంచి 2024 వరకు ఈ పదవుల్లోనే కొనసాగాడు. 2021లో రాజస్థాన్‌లో చేరిన సంగక్కర డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కెరీర్ ప్రారంభించి కోచ్‌గా నియమితుడయ్యాడు. అతడి గైడెన్స్‌లో రాజస్థాన్ జట్టు నాలుగు సార్లు ప్లే ఆఫ్స్ వరకు వెళ్లింది. అయితే ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు రాహుల్ ద్రవిడ్ రాకతో సంగాను రాజస్థాన్ పక్కన పెట్టింది. ఇప్పుడు ద్రవిడ్ తన పదవి నుంచి వైదొలగడంతో సంగక్కర మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ విషయాన్ని ఆర్ఆర్ యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా ధ్రువీకరిచింది. ఈ సందర్భంగా రాజస్తాన్ రాయల్స్‌కు రెండో ఐపీఎల్ టైటిల్‌ను అందించేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తాను సంగక్కర పేర్కొన్నాడు.

కెప్టెన్ అతడేనా?

ఐపీఎల్ 2026 మెగా వేలానికి ముందు కెప్టెన్ సంజు శాంసన్ ట్రేడ్ చేసి సీఎస్కే స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ సీజన్‌కు ముందు జట్టు తమ కొత్త సారథిని ప్రకటించాల్సి ఉంది. అయితే జడేజానే జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కెరీర్ చివరి దశలో ఉన్న జడేజా తన అనుభవాన్ని జోడించి జట్టుకు ఐపీఎల్ టైటిల్‌ను అందించడానికి కృషి చేస్తారని ఫ్రాంచైజీ ఆశిస్తోంది.

## టెస్ట్ క్రికెట్‌ను భవిష్యత్‌ను నాశనం చేస్తున్నరు.



ముంబై,నవంబర్ 17 ,మనగళం : కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక కుప్పకూలింది. దక్షిణాఫ్రికా దాదాపు 15 సంవత్సరాల తర్వాత తొలిసారిగా భారత్‌లో టెస్టులో విజయం సాధించింది. అయితే, ఈడెన్ గార్డెన్ పిచ్‌ను స్పిన్ అనుకూలంగా తయారు చేయించి.. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలన్న టీమిండియా వ్యూహం బెడిసికొట్టింది. ప్రత్యర్థిని స్పిన్ ఉచ్చులోకి దించి విజయం సాధించాలని భావించగా.. టీమిండియా బ్యాటర్లు దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్లను ఎదుర్కోలేక వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. మ్యాచ్ తర్వాత టీమిండియా స్పిన్ వ్యూహాన్ని గంభీర్ సమర్థించుకున్నాడు. స్పిన్ అనుకూల పిచ్‌ను తయారు చేయాలని చెప్పినట్లుగా హెడ్‌కోచ్ స్పష్టం చేశారు. టీమిండియా వ్యూహంపై పలువురు మాజీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే మాజీ హాఫ్ స్పిన్నర్ హర్భజన్ సైతం ఘాటుగా స్పందిస్తూ.. ఇది 'టెస్ట్ క్రికెట్ విధ్వంసం'గా అభివర్ణించాడు. ఈ పరిస్థితులు ప్లేయర్స్ అభివృద్ధికి ఆటంకంగా మారుతాయని చెప్పాడు. 'వారు టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేశారు. టెస్ట్ క్రికెట్‌కు హృదయపూర్వక నివాళి' అంటూ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'వారు స్పిన్‌కు అనుకూల పిచ్‌లు తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ని పూర్తిగా నాశనం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. కానీ, దీనిగురించి ఎవరూ మాట్లాడరు. ఎందుకంటే ఇన్నాళ్లు బాగానే ఉందని, జట్టు గెలిచినప్పుడు ప్రతీది బాగానే కనిపిస్తుంది. ఎవరో వికెట్లు తీయడంతో జట్టు గెలిచింది. వికెట్లు పడగొట్టినవారంతా గొప్ప క్రికెటర్లుగా మారారు. ప్రతి ఒక్కరూ ప్రతీది బాగా జరుతుందని భావిస్తారు. ఈ ధోరణి ఇప్పుడే ప్రారంభం కాలేదు. ఇది సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇది తప్పుడు మార్గమని భావిస్తున్నాను.ఈ సమస్యను పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే అలాంటి పిచ్‌లు ఆటగాళ్ల అభివృద్ధికి దోహదపడవు. క్రీజును వదిలి ముందుకురావడం లేదు. మీరు మిల్లుకు కట్టిన ఎద్దులా తిరుగుతున్నారు. ఇలాంటి పిచ్‌లు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్తాయో ఆలోచించాల్సిన సమయం ఇది. ఇక్కడ మీ బ్యాట్స్‌మెన్ పరుగులు ఎలా స్కోర్ చేయాలో తెలియదు. వారు ఎలా బ్యాటింగ్ చేయాలో తెలియనట్లు కనిపిస్తున్నారు. మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో బ్యాటర్లు అవుట్ కాలేదు. పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో అవుట్ అయ్యారు. పరిస్థితులు పూర్తిగా బౌలింగ్‌కే అనుకూలిస్తే సమర్థుడైన బౌలర్, బ్యాట్స్‌మెన్ల మధ్య తేడా ఏంటీ? టెస్ట్ క్రికెట్‌ను చూస్తే బాధగా ఉంది. మనం ఇలా ఎందుకు చేస్తున్నామో నాకు తెలియదు' అంటూ హర్భజన్ వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా.. భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఈ నెల 22 నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానున్నది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310